ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 23 ఆగస్టు, 2025 | పేజీలు : 06

# యూరియా కోసం క్యూ కట్టారు..



ప్రజాపక్షం/నిజాంపేట్: కొన్ని రోజులుగా యూరియా కొరత ఏర్పడడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నిజాంపేట మండలం నస్కల్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి పంపిణీ చేపట్టారు. వారు మాట్లాడుతూ, రైతులు ఎవరు అధైర్యపడొద్దు అని అవసరమైనంత యూరియా అందుబాటులో ఉందని ఎలాంటి అపోహలను నమ్మవద్దన్నారు. ఈ నెల యూరియా ఆ నెలలోనే వస్తుందని సెప్టెంబర్ నెల యూరియా ఆగస్టులో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. శుక్రవారం నస్కల్ గ్రామానికి 20 మెట్రిక్ టన్నుల యూరియాను చల్మెడ, రాంపూర్, నస్కల్, నగరం గ్రామాలకు సంబంధించిన రైతులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నస్కల్ నందగోకులం రాంపూర్ నగరం గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## మానుకోటలో నకిలీ మద్యం తయారీ ముఠా అరెస్టు

# రూ.4లక్షల విలువైన మద్యం స్వాధీనం

### జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్



ప్రజాపక్షం/మహబూబాబాద్: మానుకోట జ్యోతిబసు నగర్ కాలనీ ఇనాని రాజగపాల్‌కు చెందిన గోదాములో నకిలీ మద్యం తయారు చేస్తున్న ముఠాను మానుకోట పోలీసులు, ఎక్సైజ్ పోలీసులు సంయుక్తంగా నమ్మదగిన సమాచారంతో దాడిచేసి పట్టుకున్నారు. అందులో కొంతమంది వ్యక్తులు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా స్పిరిట్‌తో నకిలీ మద్యం తయారు చేస్తుండగా పట్టుకున్నారు. జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్ అందించిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లా శాయంపేటకు చెందిన అల్లం రవీందర్ గతంలో మద్యప్రదేశ్ నుండి అక్రమంగా తక్కువ ధరకు మద్యం కొనుగోలు చేసి వాటిని వరంగల్ ప్రాంతంలో ఎక్కువ ధరకు అమ్మేవాడు, మహారాష్ట్ర నాగపూర్కు చెందిన ఆశీష్ ఠాకూర్ పరిచయంతో అతను కూడా రవీందర్‌లాగే అక్రమంగా దొంగ మద్యం అమ్మేవాడు. ఈ క్రమంలో రవీందర్‌పై వరంగల్ ఖాజీపేట ఎక్సైజ్ పోలీ స్టేషన్‌లో కేసులు కూడా నమోదయ్యాయి. కొద్ది రోజులు అల్లం రవీందర్ బ్యాంకులో కస్టమర్లకు లోన్లు, క్రెడిట్ కార్డులు ఇప్పించేవాడు. ఈ క్రమంలో ఖమ్మంకు చెందిన షేక్ షాబార్ పాషా ఆర్ ఎంపి డాక్టర్ పరిచయం అయ్యాడు. రవీందర్‌కు డబ్బులు సరిపోకపోవడంతో అక్రమ మార్గంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని గతంలో పరిచయం నాగపూర్‌కు చెందిన ఆశీష్ ఠాకూర్‌తో కలిలసి స్పిరిట్‌తో మద్యం తయారు చేసి, అమ్మి లాభపడాలని వారిద్దరూ కలిసి ఆశీష్ ఠాకూర్‌తో మాట్లాడి రూ.1.50.000 ఇచ్చి దానికి సరిపడా స్పిరిట్ అతని ద్వారా తెప్పించారు. ఈ క్రమంలో వీరిరువురికీ వరంగల్ పెరికవాడకు చెందిన ములుగు రాజు, తేజ, గార్ల మండలం పెద్ద కిష్టాపురంకు చెందిన ఓర్సు గోపాలకృష్ణ, జక్కుల రమేష్ పరిచయం కాగా వారు కూడా వారివారి వ్యాపారాల్లో నష్టం రావడంతో అక్రమ మార్గంలో ఆరుగురూ కలిసి ఆశీష్ ఠాకూర్ పంపిన స్పిరిట్‌తో మానవ ఆరోగ్యానికి హాని కలిగించే నకిలీ మద్యం తయారు చేసి అమ్మేందుకు మహబూబాబాద్‌లో రాజగోపాల్‌కు చెందిన ఎలక్ట్రికల్ స్టోర్ రూమ్ కోసమని అబద్ధం చెప్పి నెలకు. రూ.27వేలకు కిరాయికి తీసుకుని దాంట్లో తేజ పంపిని 180ఎంల్ పరిమాణం ఉన్న ప్లాస్టిక్ బాటిల్స్, వాటి మూతలు, మద్యం రంగులా ఉండేందుకు స్పిరట్‌లో కలిపే (కారమెల్ )కలర్‌తో 2,688 నకిలీ మద్యం బాటిల్స్ తయారుచేసి వాటిపై ఓల్డ్ అడ్మిరల్ స్పెషల్ వివిఎస్ఓపి బ్రాంది కంపెనీకి చెందిన నకిలీ స్టిక్కర్లు అంటించి వాటిని ఓ కాటన్ బాక్స్‌లో పెట్టి ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్ చుట్టుప్రక్కల ప్రాంతాలకు తీసుకువెళ్ళి అమ్ముదామని రెండు కార్లలో సిద్ధం చేసుకుంటుండగా మహబూబాబాద్ టౌన్ పోలీసులు, ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. వరంగల్‌కు చెందిన రామ్ తేజ, మహారాష్ట్ర నాగపూర్‌కు చెందిన ఆశిష్ ఠాకూర్‌పరారీలో ఉన్నట్లు ఎస్పి తెలిపారు.

# పల్లెలకు సొబగులు



### ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

ప్రజాపక్షం/కొడకండ్ల: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పనుల జాతరలో భాగంగా మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలును ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి ప్రారంభించారు. శుక్రవారం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మండలంలోని ఏడునూతుల గ్రామంలో రూ.12లక్షల వ్యయంతో నిర్మించబడుతున్న అంగన్వాడి భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పలువురు ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ కండువాలు కప్పుకొని పార్టీలో చేరడం జరిగింది. అనందరం ఎమ్మెల్యే మండలంలోని రామవరంలో రూ.12లక్షలతో నిర్మించబడుతున్న మరో అంగన్వాడి భవనానికి శంకుస్థాపన చేశారు. అంగన్వాడి భవనాల ద్వారా చిన్నారుల విద్య, పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణ మరింత మెరుగుపడుతుందని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి తెలిపారు. అదేవిధంగా మండలంలోని మైదం చెరువు తండా జాటోతు తండా వరకు సుమారు రూ.96లక్షల వ్యయంతో నిర్మించిన బీటీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రహదారి ద్వారా గ్రామీణ ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సులభతరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, బ్లాక్, మండల అధ్యక్షులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కృషి



ప్రజాపక్షం/భూపాలపల్లి : గ్రామాల అభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పనుల జాతర 2025ను చేపట్టినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని □యోజకవర్గంలోని, చిట్యాల మండలాల్లో పనుల జాతరలో కార్యక్రమంలో భాగంగా వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, పల్లెలు మురిసేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పనుల జాతర 2025 కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. పంచాయతీరాజ్, గ్రామీణాభి వృద్ధిశాఖ ఆధ్వర్యంలో ఉపాధిహామీ పథకం, స్వచ్ఛ భారత్ మిషన్, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల ద్వారా చేపట్ట బోయే కొత్త పనులను ఏక కాలంలో ప్రా రంభించటానికి పను ల జాతరకు శుక్ర వారం శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా గతంలో పూర్తయిన పనులనుప్రారంభిస్తున్నామని తెలి పారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ మాట్లాడుతూ.. జిల్లాలో 10 75 పనులను పనుల జాతర కార్యక్రమం ద్వారా చేపట్టినట్లు తెలిపారు. ఆర్థిక సంవత్సరంలో ఎక్కువ ఉపాధి పనిదినాలు చేసిన దివ్యాంగుల కుటుంబాలు, పంచాయతీ సిబ్బందిని, భూగర్భ జలాలు, చెట్ల పెంపకంలో భాగస్వాములయిన వారిని సన్మానించామని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డీఓ బాలకృష్ణ, డిపిఓ శ్రీలత, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, ఎంపిడీవోలు అనిత, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# డంప్‌యార్డు ఎత్తివేతకు డిమాండ్

* మున్సిపల్ కమిషనర్‌కు వ్యతిరేకంగా నినాదాలు
* పోలీసుల జోక్యంతో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని కమిషనర్ హామీ




ప్రజాపక్షం/ సిద్దిపేట : సిద్దిపేట మున్సిపాల్టీకి చెందిన వ్యర్థపదార్థాలు డంప్ యార్డు వరదరాజ్‌పల్లిలో వేయటం వల్ల చెరువుల్లో చెపలు మృతి చెంది తాము ఉపాధి కోల్పోతున్నామని జిల్లా పరిధిలోని మిరుదొడ్డి మండలం వరదరాజ్‌పల్లి, గోవర్ధనగిరి. గుడికందుల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామాల శివారులో ఉన్న డంప్‌యార్డును ఎత్తివేయాలని ఎంపి రఘునందన్‌రావు దృష్టికి తీసుకరాగా, మున్సిపల్ కమిషనర్‌కు కలువాలని సూచించినట్లు సమాచారం. దీంతో వరదరాజ్‌పల్లి, గుడికందుల,గోవర్ధనగిరికి చెందిన గ్రామస్తులు సిద్దిపేట మున్సిపల్ కార్యాలయానికి వచ్చి కమిషనర్‌కు కలిసేందుకు రాగా, కమిషనర్ శ్రీక్షిత్ కుమార్ తన చాంబర్‌కు నలుగురును మాత్రమే రావాలని చెప్పినట్లు సమాచారం . తమ సమస్య వినకుండ మున్సిపల్ సిబ్బందితో తమను గెంటివేయించే యత్నం చేశారని గ్రామస్తులు ఆరోపించారు. అందరు వస్తే తాను మాట్లాడనని..మీరు ఏం చేసుకుంటారో చేసుకోవాలని దురుసుగా సమాధానం ఇచ్చి వెళ్లిపోయారన్నారు. దీంతో వరదరాజ్‌పల్లి, గోవర్ధనగిరి, గుడికందుల గ్రామస్తులు మున్సిపల్ కమిషనర్ చాంబర్ ముందు బైటాయించి కమిషనర్‌కు వ్యతిరేకంగా పెద్ద నినాదాలు చేశారు. అరగంటకు పైగా ధర్నా చేసి.పెద్ద ఎత్తున నినాదాలతో కార్యలయాన్ని స్థంబింపచేసి నిరసన వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్‌ను సస్పెండ్ చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూం కమిషనర్ చాంబర్ ముందు బైఠాయించారు. గ్రామస్తుల అకస్మాత్తుగా చేపట్టిన ధర్నాతో కమిషనర్ ఖంగుతిన్నారు. చివరకు పోలీసులు వచ్చిన ఆందోళన కారులతో చర్చించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీక్షిత్ కుమార్ దిగి వచ్చి గ్రామస్తులతో చర్చించారు. వారు ఇచ్చిన వినతి పత్రాన్ని కమిషనర్ శ్రీక్షిత్ కుమార్ స్వీకరించారు. అందరు ఒకేసారి వస్తానంటే తాను అనుమతించనని, నల్గురికి మాత్రమే అనుమతిస్తానని స్పష్టం చేసినట్లు తెలిపారు. అందరు ఒకే సారి వస్తే చర్చక పక్కదారి పోయే అస్కారం ఉందన్నారు. ఆనంతరం ఈ విషయంపై విచారణ జరిపించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీనిచ్చారు. దీంతో మిరుదొడ్డి మండలం వరదరాజ్‌పల్లి,గోవర్ధనిగిరి, గుడికందుల గ్రామస్తులు ఆందోళన విరమించారు.

# హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

**ప్రజాపక్షం/నర్సంపేట :** నర్సంపేట సబ్ జైలులో రిమాండ్ మహిళా ఖైదీ మృతిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలని ఎంఎస్‌పి ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షుడు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జీ వైకే డాక్టర్ విశ్వనాథ్ మాదిగ, ఎంఎస్‌పి జాతీయ నాయకుడు, వరంగల్ జిల్లా ఇన్‌చార్జీ వంగూరి ఆనందరావు మాదిగలు డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.అనంతరం నర్సంపేట ఆర్‌డివో ఉమా రాణికిఃః వినతిపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 13న హన్మకొండలోని సుబేదారి పోలీస్ స్టేషన్ నుండి రిమాండ్ ఖైదీగా పెండ్యాల సుచరితను తీసుకొచ్చారని, అప్పటి నుండి జైలు అధికారిణి లాఠీతో కొట్టి, ఆహారం పెట్టకుండా మానసికంగా హింసించి అనారోగ్యం పాలయ్యే విధంగా చేశారని, కడుపు నొప్పి వచ్చిందని చెప్పినప్పటికి ఆస్పత్రికి తీసుకెళ్లకుండా నిర్లక్ష్యం ప్రదర్శించారని, దీంతో సుచరిత చనిపోయిందని, వెంటనే ఆ జైలు అధికారిని సస్పెండ్ చేసి హైకోర్టు సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలన్నారు. మృతురాలి కుటుంబానికి రూ. 50లక్షల నష్టపరిహారంతోపాటు, ఆమె కుమార్తె సుక్షిత చదువు బాధ్యత ప్రభుత్వమే వహించాలని డిమాండ్ చేశారు. ఆ కుటుంబానికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు జాతీయ నాయకులు వేల్పుల సూరన్న, ఎంఎస్‌పీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు దళిత రత్న కల్లెపల్లి ప్రణయ్‌దీప్, నాయకులు తడుగుల విజయ్, కట్ల రాజశేఖర్, కోడారి రవి, మైసి శోభన్, ఆరేపల్లి బాబు, నిరంజన్, పెండ్యాల సుక్షిత తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు పంపిణీలో కానరాని రెవెన్యూ సిబ్బంది

**ప్రజాపక్షం/నర్సంపేట:** నర్సంపేట మండలంలో రేషన్ కార్డ్ పంపిణీలో మండల రెవెన్యూ అధికారుల కానరావడంలేదని, దీంతో కాంగ్రెస్ కార్యకర్తలు రేషన్ కార్డులను పంచుతున్నారని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు తనుగుల అంబేద్కర్ అన్నారు. నర్సంపేట మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కు వినతిపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట మండలంలోని అర్హులైన రేషన్ కార్డు లబ్ధిదారులకు కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి రేషన్ కార్డులు పంచడం, అదే విదంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఇళ్లు గ్రామాల్లో కడుతున్నారని, అర్హులైన పేదలకు కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇళ్లను మంజూరు చేస్తున్నారని ఆరోపించారు. గ్రామాలలో అర్హులైన పేదలకు మాత్రమే ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కుంభం కోమల్ రెడ్డి, జిల్లా పార్టీ నాయకులు గాదుగోని అనిల్, మండల పార్టీ జనరల్ సెక్రెటరీ భట్టు మదన్, ఉపాధ్యక్షులు భూసాని సుదర్శన్ పురాని రమేష్, గోలి యుగంధర్, హర్షవర్ధన్, పుట్ట రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మతోన్మాద విధానాలను తిప్పికొట్టాలి



**ప్రజాపక్షం/ తొర్రూరు :** దేశంలో బీజేపీ పార్టీ అనుసరిస్తున్న మతోన్మాద విధానాలను తిప్పికొట్టేందుకు గ్రామ శాఖల స్థాయి నుండి పోరాటాలు ఉధృతం చేయాలని సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పి.సోమయ్య అన్నారు. డివిజన్ కేంద్రంలో తిరుమల ఫంక్షన్ హాల్‌లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న సీపీఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను శుక్రవారం ప్రారంభించారు. సీపీఎం తొర్రూరు మండల కార్యదర్శి ఎండి.యాకూబ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సోమయ్య మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ పార్టీ అనుసరిస్తున్న విధానాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. స్వతంత్రంగా పని చేసే ఎన్నికల సంఘాన్ని చేతిలోకి తీసుకొని బిహార్‌లో సామూహికంగా ఓట్ల తొలగింపు చేపట్టి రాజ్యానికి విరుద్ధంగా వ్యవహరించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందన్నారు. అనంతరం గునిగంటి రాజన్న ప్రిన్సిపాల్‌గా వ్యవహరించిన శిక్షణ తరగతుల్లో సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో గట్టెక్కడానికి అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత హామీలను అమలు చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను గ్రామస్థాయిలోకి తీసుకెళ్లి ప్రజా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. రాజకీయ శిక్షణ తరగతుల ప్రారంభం సందర్భంగా పార్టీ జెండాను సీనియర్ నాయకులు జన్నపురెడ్డి సోమిరెడ్డి ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, మండల కార్యదర్శి ఎండి.యాకూబ్, గునిగంటి మోహన్, సీతారాం, హరి, మండల నాయకులు యం.సాంబయ్య, జె.శ్రీనివాస్, డొనక దర్గయ్య, సాయిమల్లు, జితేందర్‌రెడ్డి, డి. యాకయ్య, బొల్లం మమతా, కె.యాకయ్య, కొత్త వెంకట్‌రెడ్డి, ఉమ్మగాని యాకయ్య, దొమ్మటి సోమయ్య, తిమ్మిడి రవి, యనమాల క్రాంతికుమార్, బోరస్వామి, వెంకటేశ్వర్లు, ఉమ్మగాని యాకయ్య పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థి విరాళం



**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మహబూబాబాద్ ప్రధానోపాధ్యాయులు భూక్య సిరి నాయక్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమం నందు పూర్వ విద్యార్థి ముత్యం వెంకన్న గౌడ్ వారి తండ్రి ముత్యం బిక్షం గౌడ్ జ్ఞాపకార్థం రూపాయలు 35000 వెచ్చించి వంట గదికి గ్రిల్స్ మరియు రంగులువేయంచాడు. మున్సిపల్ డిఇ ఉపేందర్ పాఠశాల కు 2 నల్లలు పెట్టించి విద్యార్థుల కు నీటి వసతి కలిపించారు. పూర్వ విద్యార్థి ముత్యం వెంకన్న మాట్లాడుతు చదువు ఉంటే ఏదయినా సాధించవచ్చు, ఇష్టం గా కష్టపడి పాఠశాల వనరులు ఉపయోగించికొని ప్ర యోజకులు కావాలి అన్నారు. డిఇ ఉపేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం కలిపిస్తున్న వసతులు ఉపయోగించు కొని గురువులు చెప్పిన విషయాలు విని రానున్న తరాలకు మార్గ దర్శకులు కావాలి అన్నారు ఈ సందర్భంగా దాత వెంకన్నకు, డిఇ ఉపేందర్‌కు ఉపాధ్యాయ బృం దం సన్మానం చేశారు. ఇంకా ఈ కార్యక్రమం లో డ్వాక్రా కోఆర్డినేటర్ సుమలత, ఉపాధ్యాయ బృందం కేదాసు వాసుదేవ్, షరీరామ్, భరత్ వ్యాస్, మాధవి, ప్రతిభ, లత, రామ్మోహన్ రావు, అశోక్ రెడ్డి, శ్రీదేవి, కళ్యాణి, శోభ,జబర్లాల్, దివ్య భారతి, రవీందర్, శ్రీధర్,రూబీనా, హేమ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముందస్తు అరెస్టు సిగ్గుచేటు

**ప్రజాపక్షం/టేకుమట్లః** బీజేపి పార్టీ నాయకుల ముందస్తు అరెస్టు చేయడం సిగ్గుచేటు అని బీజేపి మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు ప్రభుత్వం పై మండిపడ్డారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో కొన్ని వర్గాల వారు మార్వాడీ గో బ్యాక్ అనే కృత్రిమ ఉద్యమంలో తెలంగాణలో అశాంతికి ప్రయత్నిస్తున్నా సమాచారంతో అలాంటి దుశ్చర్యలకు పాల్పడే వర్గాలను వదిలేసి బీజేపి నాయకులను ముందస్తు అరెస్టు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన గొడువకు ప్రాంతీయ తత్వం అంటగట్టి,బతుకుదెరువు కోసం రాష్ట్రానికి వచ్చి ఇక్కడి సమాజంతో కలిసిమెలిసి జీవిస్తున్నా మార్వాడీల పై కొన్ని వర్గాలు ప్రాంతీయ పార్టీలు ద్వేషాన్ని పెంచే ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు.దేశం అందరిది ఎవరైనా ఎక్కడైనా జీవనం కొనసాగించవచ్చని,వ్యాపారాలు పెట్టుకోవచ్చని,బతుకుదెరువు చూసుకోవచ్చని అది రాజ్యాగం కల్పించిన హక్కు అని అన్నారు.మండలంలో మార్వాడీలు బతుకుదెరువు కోసం ఇతర ప్రాతాల నుండి వచ్చి ఇక్కడి ప్రజలతో జీవనం కొనసాగిస్తున్నా వారికి బీజేపి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.మండలప్రధానకార్యదర్శి గాజుల అజయ్, చిలుక ప్రణీత్, దానవేన చిన్నకుమార్ ఉన్నారు.

# ప్రాణాలు పోయేంతవరకూ పట్టించుకోరా?

**ప్రజాపక్షం/గూడూరు:** ప్రాణాలు పోయేంతవరకు కూడా సమస్యను పరిష్కరించకుండా తాత్సారం చేసి ప్రాణాలు పోయేందుకు కారణమవుతున్న యంత్రాంగాన్ని చూసి ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తారు. వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం వెంగంపేట గ్రామపంచాయతీ ఆవరణలో మూడు నెలల క్రితం నూతన భవన నిర్మాణానికీ రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందని దాని కోసం స్తానిక ఫారెస్ట్ క్వార్టర్స్ ఆవరణలో ముగ్గుపోసి గోతులు తీశారు.వర్షాలకు గుంతలు నీటితో నిండి బావులను తలపిస్తున్నాయి.హాని కలుగుతుందని పలు మార్లు మండల ఎంపిఓ గ్రామ కార్యదర్శి ఏవోలకు చెప్పినా పట్టించుకున్న పాపాన పోలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మాజీ ప్రజాప్రతినిధుల దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో వారు ఏఈని అడగ్గా గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికీ అనుమతులు రద్దయ్యాయని చెప్పడం జరింగింది. అయితే గుంతలు పూడ్చకుండా వదిలేయడం వల్ల తీవ్ర పరిస్థితులు ఎదురువుతాయని చెప్పారు. ఇదిలా ఉండగా తాజాగా శుక్రవారం ఆ రంధ్రాల్లో గేద దూడ పడిపోయింది. అయితే ఇది మొదటిసారి కాదని, ఇప్పటికే ఒక దూడ అందులో పడిందని ప్రజలు చెప్తున్నారు. మూగజీవాల సంగతి పక్కన పెడితే ఒక వేళ చిన్న పిల్లలు అటువైపు వెళ్లి అందులో పడితే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. దీనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ మాజీ సర్పంచ్ జరుపుల ఏరియా ఉపసర్పంచ్ దుర్గయ్యస్థానికులు మల్లేష్ యాకయ్య వెంకటేశ్ పద్మ నరహింహులు సాయిలు రమేష్ తదితరులు కోరుతున్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని తీగారం గ్రామానికి చెందిన జిట్టబోయిన మల్లయ్య ఇటీవల మృతిచెందగా స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం తమ్మడపల్లి జి గ్రామానికి చెందిన స్టేషన్‌ఘనపూర్ ఎన్టీవీ రిపోర్టర్ కొత్త రంజిత్ తండ్రి కొత్త వెంకటేశ్వర్లు తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవడంతో వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన వేల్పుల సోమనర్సమ్మ, గాజుల సంపత్, ఎల్లయ్య, సోమయ్య మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నానోయూరియా లాభదాయకం

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** నానో యూరియాతో రైతులకు అన్ని విధాలుగా మేలు జరుగుతుందని మండల వ్యవసాయాధికారి అక్కిరెడ్డి కర్ణాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలో రైతులకు నానో యూరియా, నానో డీఏపీ యొక్క లాభాలు, వాటిని ఉపయోగించు విధానాలను వ్యవసాయాధికారుల ఆధ్వర్యంలో వివరించడం జరిగంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక బ్యాగ్ గ్రాన్యులర్ యూరియా రూ.266.5కి గాను, కాంప్లెక్స్ ఎరువులలో డీఏపీ రూ.1350 ఉన్నాయని కానీ నానో యూరియా రూ.225 నుండి 230, నానో డీఏపీ రూ.600లకి లభిస్తుందన్నారు. కావున రైతులు గమనించి నానో ఎరువులను వాడి లాభం పొందడమే గాక ప్రభుత్వం మీద ఉన్న సబ్సిడీ భారాన్ని కూడా తగ్గించొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్‌కుమార్, రైతులు కొమురయ్య, రాజు, కుమారస్వామి, రాకేష్, దేవ, తదితరులు పాల్గొన్నారు.

# ఇంకుడు గుంతల ప్రాధాన్యం

**ప్రజాపక్షం/ఖానాపూర్ః** నర్సంపేట ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం ఖానాపూర్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్‌రెడ్డి సూచనల మేరకు ప్రభుత్వ ప్రవేశపెట్టి ఉపాధిహామీ పనుల్లో భాగంగా కొత్తూరు గ్రామంలో చేపట్టిన ఇంకుడుగుంతల నిర్మాణ పనులను కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ముగ్గుపోసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆరె సంపత్ కుమార్, ఉపాధ్యక్షులు అజ్మీర రాజు, మండల కార్యదర్శి కోరె రాములు, పంచాయతీ సెక్రటరీ స్రవంతి, ఫీల్డ్ అసిస్టెంట్ జాటోతు కిషన్, జిపి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పోరిక శ్యామల నాయక్‌కు ఫోక్ లెజెండ్ అవార్డు



**ప్రజాపక్షం/ములుగుః** హనుమకొండలోని నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో జరిగిన భాషా సాంస్కృతిక శాఖ, అంజలి మీడియా గ్రూప్ కలిసి అట్టహాసంగా నిర్వహించిన కళా ప్రాంగణంలో ఓరుగల్లు జానపద జాతర 2025కి గాను ఓరుగల్లు జానపద శిఖరాలు అయినా వరంగల్ శంకర్, సారంగపాణిల కళా వారసత్వాన్ని కొనసాగింపులో భాగంగా పోరిక శ్యామల నాయక్‌కు ములుగు ఫోక్ లెజెండ్ అవార్డును శుక్రవారం ప్రధానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మరో పోరిక శ్యామల నాయక్ జూనియర్ ఘంటసాలగా, మరో నందమూరి తారకరామారావులా అందరి మన్ననలు పొందారని వీరు నిర్వహించిన కళాయాత్ర ములుగు జిల్లాలో మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చి పెట్టాయని, ఒక గిరిజన కుటుంబంలో నుండి వచ్చిణ అణిముత్యం అన్నారు. శ్యామలనాయక్ ఉపాధ్యాయునిగా మారుమూల గిరిజన గ్రామాలలో ఎంతో మంది పేద పిల్లలను విద్యతో పాటు సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడు విధంగా తీర్చిదిద్దారని తాము సైతం చేయలేని కళాయాత్రను ప్రజల ముందుకు తీసుకెళ్ళి మన్ననలు పొందారన్నారు. ముఖ్య అతిథిగా అందరి టీవి అధినేత కామిశెట్టి రాజు పటేల్, గోల్కొండ బుచ్చన్న, తాళ్ల సునీల్, జూపాక శివలు వరంగల్ శ్రీనివాస్, డాక్టర్ పసునూరి రవీందర్, గిద్దె రామ్ నరసయ్య, వల్లంపట్ల నాగేశ్వర రావు, సీతాల ఘవేందర్, డాక్టర్ వెన్నెల శ్రీనాథ్, ధారా దేవేందర్, రాగుల శంకర్, అజ్మీర వెంకట్ రామ్ నాయక్, రేలా విజయ్, కొడిమెల కిరణ్, మోతె రమేష్, రఘు, రాణి పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర మహా సభల్లో నాయకులు




**ప్రజాపక్షం/బెజ్జంకి:** పేద బడుగు బలహీన వర్గాల పక్షాన సిపిఐ నిరంతరం పోరాడుతుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.మేడ్చేల్ మల్కాజిగిరి జిల్లా గాజుల రామారంలో సిపిఐ 4వ రాష్ట్ర మహా సభలు జరుగుతున్న నేపథ్యంలో శుక్రవారం ప్రతినిధుల సమావేశంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సంగెం మధు,శ్రీశైలం పాల్గోన్నారు.

## గెజిటెడ్ హెచ్ఎంగా నరసింహారావు

**ప్రజాపక్షం/గజ్వేల్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌదరి పల్లి గజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా నరసింహారావుకు పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టారు. పదోన్నతిపై వచ్చి బాధ్యతలు చేపట్టిన నరసింహారావును పిఆర్టియు సిద్ధిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి శశిధర్ శర్మ పిఆర్టియు మండల శాఖ అధ్యక్షులు తోకల చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పారుపల్లి నరసింహారెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గజిటెడ్ ప్రధానోపాధ్యాయుల రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బద్దిపడగ రమేష్, సంఘ బాధ్యులు నరసింహారెడ్డి, ప్రశాంత్, పాఠశాల ఉపాధ్యాయులు బుచ్చి రాములు, కృష్ణారెడ్డి రిపాల్ రెడ్డి, కనకయ్య, శైలజ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పెద్దపీట

**ప్రజాపక్షం/గజ్వేల్:** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసి నిధులు కేటాయిస్తున్నట్లు వంటిమామిడి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ మోహన్, గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం చాంద్ ఖాన్ మక్తా, మర్కుక్, ఇప్పలగూడ గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాలకు వారు శంకుస్థాపన చేసిన సందర్భంగా మాట్లాడారు. అర్హులైన ప్రతి పేదకు సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు, ఇండ్లు మంజూరి చేస్తున్నట్లు స్పష్టం చేశారు. అంతేకాకుండా ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 కే వంట గ్యాస్ సిలిండర్, 200 ల యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ తదితర వర్తింపజేస్తూ ప్రజా ప్రభుత్వంగా పేరు తెచ్చుకున్నట్లు తెలిపారు. మాజీ ఎంపీపీ వైస్ ప్రెసిడెంట్ ముత్యంరెడ్డి, మాజీ ఎంపీటీసీ సజనిత బిక్షపతి రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు పోతగళ్ల రవి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బాలకృష్ణ రెడ్డి, మర్కుక్ మండల పార్టీ అధ్యక్షులు కనకయ్య గౌడ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వినాయక మంటపాలకు అనుమతి ఉండాలి



**ప్రజాపక్షం/బెజ్జంకి:** వినాయక మండపాలకు అనుమతులు తప్పనిసరి తీసుకోవాలని అదేవిధంగా నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతవరణంలో జరుపుకోవాలని స్థానిక ఏఎస్ఐ శంకర్రావు సూచించారు.మండలంలోని ఆయా గ్రామాల ఉత్సవ నిర్వహన కమిటీ సభ్యులకు సూచించారు.శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్టేషన్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలపై ఆవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ వినాయకుడి మండపాలు ఏర్పాటు చేసుకునే వారు తప్పనిసరిగా వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలని తెలిపారు. ఏలాంటి విద్యుత్ షాక్‌కు గురి కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని డిజేలకు అనుమతి లేదని ఉత్సవాలను ప్రశాంత వాతవరణంలో జరుపుకోవాలని తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ఉత్సవ కమిటీ సభ్యులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎరువులు ఇవ్వాలని రాస్తారోకో

**ప్రజాపక్షం / హుస్నాబాద్:** రైతులకు సకాలంలో ఎరువులు అందించాలని నిరశిస్తు శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలోని అక్కన్నపేట చౌరస్తాలో ధర్నా నిర్వహించి నిరసన తెలపారు. ఈ సందర్భంగా బిఆర్ ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రైతులకు సకాలంలో ఎరువులు అందించడంలో అధికారులు, నాయకులకు అవగాహణ లేక పోవడం నేడు రాష్ట్రం అంతట రైతులు రోడ్డు ఎక్కవలసిన పరిస్థితి ఏర్పాడిందని అన్నారు. నేడు రైతు ఒక్క యూరియ బస్తా కోసం వ్యవసాయ పనులు వదులుకుని దుకాణాల చుట్టు తిరిగే పరిస్థితి ఏర్పాడింది రైతులు పాసు బుక్క పట్టుకుని దుకాణాల వెంట తిరిగి రైతులు అలసిపోతున్న ప్రభుత్వం కళ్లు తెరువడం లేదని అగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు రైతులకు ఎరువులు అందిచంలో పూర్తి విఫలం చెంది బిఅర్ ఎస్ పార్టీ నేతలే రైతులను రోడ్డు ఎక్కిస్తున్నరని అరోపనలు చేయడం సరికాదన్నారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ యూరియా పై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. నాయకులు పట్టణ అద్యక్షులు అన్వర్‌పాషా, అధికార ప్రతినిధులు ఐలేని మల్లికార్జున్‌రెడ్డి, వెంకట్రాం రెడ్డి, మాజీ మార్కెట్ కమీటి చైర్మెన్ తిరుపతిరెడ్డి,రాజిరెడ్డి,శ్యాంసుందర్‌గౌడు, వాల నవీన్, భాగ్యరెడ్డి, సదానందం, మోహన్‌రెడ్డి , ప్రభాకర్‌రెడ్డి, మేకల వికాస్, తో రైతులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పొన్నం



**ప్రజాపక్షం/కొహెడః** సిద్ధిపేట జిల్లా కొహెడ మండలం బస్వాపూర్ గ్రామంలో రూ.12 లక్షల రూపాయల వ్యయంతో నూతన అంగన్వాడీ భవన నిర్మాణానికి బీసీ సంక్షేమ శాఖ, రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు.అరెపల్లి గ్రామంలో రూ.20 లక్షల నూతన గ్రామ పంచాయతీ, 12 లక్షల నూతన అంగన్వాడీ భవన నిర్మాణానికి, తీగలకుంట పల్లె నుండి శ్రీరాములపల్లి వరకు 1.5 కోట్ల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి, తీగలగుట్టపల్లిలో బస్వరాజు రామచంద్రం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం గడప కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమవతి, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మల జయరాజ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కొహెడలో ప్రభుత్వ భూమి లెక్క తేల్చండి



**ప్రజాపక్షం/కొహెడః** కొహెడ మండల కేంద్రంలో ప్రభుత్వ భూమి లేక ప్రభుత్వ భవనాలు పక్క ఊర్లకు తరలిపోతున్నాయని, కొహెడ ప్రభుత్వ భూమి ఎంత ఉందో రెవెన్యూ అధికారులు లెక్క తెల్చాలని బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్, మాజీ ఎంపీటీసీ ఖమ్మం వేంకటేశం, స్వరూప అన్నారు.శుక్రవారం పత్రిక సమావేశంలో వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో నాలుగు అంగన్వాడీ కేంద్రాలు ఉండు రెండు శాశ్వత భవనాలు, రెండు అద్దె భవనాలలో పనిచేస్తున్నాయని, ఇటీవల కొత్తగా అంగన్వాడీ బిల్డింగ్ కట్టడానికి ప్రభుత్వ స్థలం లేక ఇప్పుడు ఇనగ్రేషన్ ఆగిపోయిన పరిస్థితి నెలకొందని, గతంతో ప్రభుత్వ స్థలాలు లేవని మార్కెట్ యార్డ్, మాడల్ స్కూల్ కస్తూరి బాయి, స్కూల్స్ సైతం ప్రభుత్వ భూమి ఉన్న గ్రామాలకు తరలిపోయిన పరిస్థితి ఉందని, ఇప్పటికైన ఎంత ప్రభుత్వ భూమి ఉందో రెవెన్యూ అధికారుల ద్వారా లెక్కలు తేల్చుతే గ్రామంలో ఏదైన బిల్డింగ్‌లు మంజూరు అయితే కట్టుకోవడానికి అనువుగా ఉంటుందని, రెవెన్యూ అధికారులు లెక్క తేల్చాలని కోరుతున్నామన్నారు.

## వ్రిహా విద్యార్థులు విజృంభణ



**ప్రజాపక్షం / రాంచంద్రాపురం :** తెలంగాణ ప్రైవేట ఉద్యోగ సంఘం నిర్వహించిన క్రికట్ టోర్నమెంట్ సీజన్ 6లో మొత్తం 20 జట్లతో పోటీ పడి వ్రిహా స్కూల్ విద్యార్థులు ఛాంపియన్లుగా నిలిచారు. ఈ టోర్నమెంట్‌లో 10 వతరగతి విద్యార్థి చరణ్, మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు అందుకోగా 9 వతరగతి విద్యార్థి అభినవ్ తన అద్భుత ఆటతీరుతో మ్యాన్ ఆప్ ది సీరిప్ అవార్డు అందుకున్నారు. విజేతలనుచైర్మన్ జిటి విజయకృష్ణ డైరెక్టర్ ప్రియ బందవి సన్మానించి విద్యతో పాటు క్రీడల్లో కూడా ముందుకు సాగాలని అభినందించారు.

## పనుల పండుగ ప్రారంభం



**ప్రజాపక్షం/చేర్యాలః** చేర్యాల మండలంలోని పనుల పండుగ సందర్భంగా ఆకునూరు, పెద్దరాజుపేట, కడవేరుగు, పోతిరెడ్డిపల్లి, నేచర్యని గ్రామాలలో ఉపాధి హామీ పనుల కింద పది లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ పది లక్షల రూపాయల షెడ్డులకు భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఏపీవో మంజుల ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.

## ఆభరణాలు హుందాతనాన్ని పెంచుతాయి

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ః** మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌లోని ఆభరణాలు హుందాతనాన్ని పెంచుతాయని సిద్దిపేట మున్సిపల్ చైర్‌పర్సన్ కడవెరుగు మంజుల రాజనర్సు అన్నారు. శుక్రవారం సిద్దిపేట పట్టణ కేంద్రంలోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌లో అర్టిస్ట్రీ ప్రదర్శనలో మిస్ తెలంగాణ ఆర్తి తుమ్మలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టోర్ హెడ్ షారిక్ షరిఫ్‌తో కలిసి వారు మాట్లాడుతూ ఆర్టిస్ట్రీ షో బ్రాండెడ్ జువలరీ ఒక విశిష్ట ఆభరణాల ప్రదర్శన అని,బంగారు,వజ్రలు,జాతి రత్న ఆభరణాలు ప్రదర్శించబడుతాయన్నారు. ఈ ఆభరణాలు అద్వితీయమైన కళా నైపుణ్యతతో ఉంటాయని కొనియాడారు. ఆర్టిస్ట్రీ షో ప్రదర్శన ఈ నెల 22 నుండి 25వ తేదీ వరకు నిర్వహించబడుతుందని వినియోగదారులు సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టోర్ మేనేజర్ శివ,వాజిద్ తదితరులు పాల్గోన్నారు.



## ఇంజనీరింగ్ విద్యతో మంచి భవిష్యత్తు




**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ః** ఇంజనీరింగ్ విద్యను అభ్యసించడం వలన విద్యార్థులకు మంచి భ్యవిష్యత్తు ఉంటుందని ఆక్విజేషన్ హెచ్ఆర్ మేనేజర్ సుష్మ, ఇందూర్ కళాశాల కరస్పాండెంట్ &సెక్రెటరీ కె కృష్ణారావుఅన్నారు.శుక్రవారంసిద్దిపేటపరిధిలోని ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాలలలో ఓరియంటేషన్ డేను నిర్వహించారు. వారు మాట్లాడుతూ నూతన ఆవిష్కరణలు ఆవిష్కరణ చేస్తూ విద్యను అభ్యషించాలని విద్యార్థులకు సూచించారు. నేటి విద్యార్థులు సాంకేతికతతో కూడిన విద్యను ఆభ్యషించాలని,సర్టిఫికేట్‌ను సాధించడానికే కాకుండా ప్రతి సబ్జెక్టులో ప్రతిభను చాటి ఉద్యోగం సాధించేలా చదువుకోవాలని తెలిపారు. కాలానికి అనుగుణంగా ఇంజనీరింగ్ విద్యలో ఆర్25 సిలబస్‌లో మార్పులు జరిగాయని తెలిపారు. కళాశాలలో అన్ని వసతులు కల్పిస్తున్నామని,గ్రామీణ వాతావరణంలో నాణ్యమైన విద్యను మన ఇందూర్ కళాశాలలో అందిస్తున్నామని ఇందూర్ కళాశాల చైర్మన్ ప్రదీప్ రెడ్డి అన్నారు. ఇందూర్ కళాశాల విద్యను సిద్దిపేట ప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జెఎన్‌టియు కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వినయ్‌బాబు,కళాశాల ప్రిన్సిపాల్ విపి రాజు, డైరెక్టర్ రాకేష్ రెడ్డి, ఇందూర్ స్టాఫ్ డాక్టర్ పద్మవతి, రహీం సుల్తానా, పాండురంగం, మహేష్, కల్పన, పిఆర్ఓ బొడ్డు రఘు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గోన్నారు.

## చిరంజీవికి అభినందన

**ప్రజాపక్షం/ కమలాపూర్:** కమలాపూర్ మండల కేంద్రంలోని ప్రైమరీ స్కూల్ ప్రభుత్వ పాఠశాలలో అంజనీపుత్ర ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అంజనీపుత్ర ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు గట్టు నారాయణ గౌడ్, వెనిశెట్టి శివ కుమార్, కాటన్ తిరుపతి, నూక రమేష్, కోట పున్నం చందర్ తదితరులు పాల్గొన్నారు.

## డిజెలకు అనుమతులు లేవు

**ప్రజాపక్షం/జనగామ:** గణేష్ మండపాలకు ముందస్తుగా అనుమతులు తీసుకోవాలని జనగామ డిసిపి రాజమహేంద్రనాయక్ అన్నారు. గణేష్ విగ్రహాల ఊరేగింపు సందర్భంగా డిజెలకు అనుమతి లేదన్నారు. శుక్రవారం జనగామలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఏసిపి నర్సయ్య, సిఐలు దామోదర్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. గతేడాది మాదిరిగానే తప్పక అనుమతులు తీసుకోవాలన్నారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా ఎలాంటి గొడవలు జరగకుండా సోదరాభావంతో పండగను జరుపుకోవాలని, ఒకరికొకరు ప్రేమ అనురాగాలతో మెదగాలన్నారు. మండపాల వద్ద ఎలాంటి గొడవలకు తావు లేకుండా చూడాలన్నారు. బందోబస్తు రీత్యా అనుమతులు తప్పనిసరి అని పోలీస్ శాఖ ఆదేశించిందన్నారు. ప్రజలు, మండపాల నిర్వాహకులు తప్పక పోలీస్ సూచనల్ని పాటించి అనుమతులు తీసుకోవాలని, నిబంధనలకు అనుగుణంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వయించాలన్నారు.

## యూత్‌కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా నిఖిల్, సురేష్

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ జన నాయకుడు చింత నిఖిల్, రామరాజుపల్లి గ్రామానికి చెందిన ఉప్పునూతల సురేష్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చింత అఖిల్, కాంగ్రెస్ మండల యూత్ కమిటీలో నియామకమయ్యారని మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సిరెడ్డికి, మండల అధ్యక్షుడు నల్ల శ్రీరామ్‌కి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

## వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోనిఅన్ని గ్రామాలలో నిర్వహించే వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని నర్మెట సిఐ అబ్బయ్య సూచించారు. శుక్రవారం బచ్చన్నపేట ఎస్ఐ హమీద్ ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయా కులాల పెద్దలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వాహకులదే అన్నారు. వేడుకలకు అన్ని ఏర్పాట్లు పక్కాగా చేసుకోవాలన్నారు. మండపాల వద్ద ఏదైనా అనుమానాస్పదంగా కనిపిస్తే తక్షణమే 100కి, స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ హమీద్, ఆయా కులాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్ల పెంపు హామీ నెరవేర్చాలి



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన చేయూత పెన్షన్ల పెంపు హామీ నిలబెట్టుకోవాలని ఎంఆర్‌పిఎస్ హనుమకొండ జిల్లా ఇంఛార్జ్ కందుకూరి సోమన్న, జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ డిమాండ్ చేసారు. శుక్రవారం భీమదేవరపల్లి మండలం గాంధీనగర్ మాణిక్యాపూర్ గ్రామాల్లో ఎంఆర్‌పిఎస్ నాయకులు మాట్ల వెంకటస్వామి అధ్యక్షతన చేయూత పెన్షనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత డిసెంబర్‌లో పెన్షన్లు పెంచుతామని హామీ ఇచ్చి నెలలు గడుస్తున్న నేటికి అమలు చేయడంలేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెన్షన్ల పెంపు హామీ నిలబెట్టుకోవాలని లేదంటే రాజీనామా చేయాలని ఆగ్రహం వ్యక్తంచేసారు. ప్రతిపక్ష, విపక్ష పార్టీలు పెన్షన్ల అంశంపై మౌనం విడాలన్నారు. సెప్టెంబర్ 9న సికింద్రాబాద్‌లో పరేడ్ గ్రౌండ్‌లో జరిగే మహాగర్జనకు తరలిరావాలని చేయూత పెన్షనర్లకు పిలుపునిచ్చారు. అనంతరం చేయూతన పెన్షనర్లతో కమిటీలు ఎన్నుకున్నారు. కార్యక్రమంలో తాళ్లపెల్లి అశోక్, తిరుపతి, సికకొమురయ్య, రాజయ్య, దేవయ్య, పౌలు, ఎల్లయ్య, ఆశీర్వాదం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌టిసి ఆదాయం పెంపునకు కృషి చేయాలి



**ప్రజాపక్షం/ తొర్రూరు :** ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు సమన్వయంతో పని చేసి ఆదాయం పెంపుకు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కరీంనగర్ జోన్ అధికారి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాల్మాన్‌రాజ్ అన్నారు. శుక్రవారం తొర్రూరు ఆర్టీసీ డిపోను సందర్శించారు. ప్రయాణికులకు అందిస్తున్న సౌకర్యాలు, కొత్తరూట్‌లకు బస్సుల ఏర్పాటు, ఆర్టీసీకి వస్తున్న ఆదాయం గురించి తొర్రూరు డిపో మేనేజర్ పద్మావతిని ఈడీ సాల్మాన్ రాజ్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిపో ఉద్యోగులు, కార్మికులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఈడీ సాల్మాన్‌రాజ్ మాట్లాడుతూ ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సకాలంలో బస్సులు నడపాలన్నారు. ప్రయాణికుల సంఖ్యను పెంచేందుకు రూట్‌లలో తగిన విధంగా సలహాలు తీసుకోవాలన్నారు. డ్రైవర్‌గా విధులు నిర్వహించే ప్రతీ ఒక్కరూ ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సురక్షిత ప్రయాణానికి ప్రాధాన్యతనివ్వాలని అన్నారు. డిపోలో ఖర్చు, ఆదాయం పరిశీలించుకోవాలని, దాంతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలన్నారు. సూపరింటెండెంట్ ట్రాఫిక్ జి.రజిత, ఎంఎఫ్ విజయ్‌కుమార్, ఆఫీస్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, సూపర్‌వైజర్లు, ఏడీసీలు, గ్యారేజ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పనుల జాతర కార్యక్రమంలో భాగంగా పాలకుర్తి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి ప్రారంభించారు. శుక్రవారం మండలంలోని కోలుకొండ, కడవెండి, దేవరుప్పుల, కామారెడ్డిగూడెం, ధర్మగడ్డ తండా, నీర్మాల గ్రామాలలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలకు, సీసీ రోడ్లకు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిపిస్తే పేదల భద్రత, రైతులకు న్యాయం, యువతకు ఉపాధి కలుగుతుందని, అలాగే గ్రామీణ ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ, మండల అధ్యక్షుడు శ్రీరామ్, వైద్యాధికారి రవితేజ, విజయ డైరీ జిల్లా చైర్మన్ ధర్మారెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు వెంకన్న,ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణాభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తా



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** గ్రామీణాభివృద్ధికి తనవంతు కృషి చేయడంలో వెనుకంజ వేయనని బీఆర్ఎస్ నేత, సామాజిక సేవ కార్యకర్త మల్లవరం వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గ్రామంలో వాటర్ ప్లాంట్ రిపేర్ కాగా ఆయన మోటార్, ఇతరత్రా మెటీరియల్ కొనుగోలు చేసి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడొద్దనే లక్ష్యంతో ప్లాంట్‌ను రిపేర్ చేయించామన్నారు. పేదింటి వర్గాలకు తాను అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు హరిప్రసాద్, టైలర్స్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తిరుపతిగౌడ్, రాజు, బాపిరాజు, దామోదర్, సంతోష్‌కుమార్‌గౌడ్, సాగర్, ప్రశాంత్‌గౌడ్, అంబదాస్, భాస్కర్‌గౌడ్, అనిల్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలపై ధర్నా

**ప్రజాపక్షం/పాలకుర్తి:** విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఎన్నికల మ్యానిఫెస్టోను అమలుపరచాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నేడు జరిగే రాష్ట్ర స్థాయి ధర్నాను విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల విద్యావనరుల కేంద్రంలో యూఎస్‌పీసీ ధర్నా గోడ పత్రికను విడుదల చేశారు. సందర్భంగా ఆ సంఘం నాయకులు ఎండి షరీఫ్, అశోక్, శేషగిరి రావు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈనెల 23న ఇందిరాపార్క్ ఎదుట రాష్ట్ర స్థాయి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దాన్ని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల బాధ్యులు బాబయ్య, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, వెంకటేశం, వెంకట నరసయ్య, సూర్య ప్రకాష్, బుచ్చయ్య, కమలాకర్‌రెడ్డి, శ్రీనివాస్, ఎన్ శ్రీనివాస్, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

## సమర్థవంతంగా పనిచేయాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ వార్షిక తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి, పోలీస్ సిబ్బందితో కిట్ ఇన్స్పెక్షన్, పరేడ్, లాఠీ డ్రిల్ చేయించడం జరిగింది. పాలకుర్తి పోలీస్ స్టేషన్‌లో ఇంకుడు గుంతను ఏర్పాటుచేసినందుకు, లాన్ గ్రాస్ గార్డెన్‌ను ఏర్పాటుచేయించినందుకు సీఐ జానకిరామ్ రెడ్డిని, ఎస్ఐ పవన్‌కుమార్‌ను డీసీపీ అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ సిబ్బంది తమ యొక్క విధులను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. రాబోయే గణేష్ నవరాత్రులను ఎటువంటి గొడవలు జరుగకుండా ప్రశాంతంగాజరిగేలాచూడాలన్నారు. వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య, పాలకుర్తి సీఐ జానకీరామ్‌రెడ్డి, ఎస్ఐ పవన్‌కుమార్, లింగారెడ్డి, యాకూబ్ హుస్సేన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పనుల కల్పనకు ప్రాధాన్యత

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జనగామ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాల్‌లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పనుల జాతర కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉపాధి హామీ పథకంలో కూలీలకు పనులు కల్పించడమే కాకుండా, వ్యక్తిగత ఆస్తుల కల్పన పనులను కల్పించనున్నామన్నారు. పశువుల కొట్టాలు, కోళ్లు, గొర్రెల షెడ్లు, ఎరువుల తయారీ కేంద్రాలు, తదితర పనులు ఉపాధిలో వేసుకుని లబ్ధి పొందాలన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమి పాఠశాలను రూ.10లక్షలతో అభివృద్ధి చేయనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.అనంతరం అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌ను జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు అధికారులతో కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు.జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మండల స్పెషల్ ఆఫీసర్ రాములు, ఎంపీడీవో శ్రీనివాసులు, మాజీ జెడ్పీటీసీ అజయ్, జనగామ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బాషు మియా, ఇంచార్జి ఏపీఎం ఎల్లస్వామి, రఘునాథపల్లి పంచాయితి కార్యదర్శి బాలకిషన్, సీసీలు రీనావతి, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## 'మిలీనియం' ఆధ్వర్యంలో రక్తదానం

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** లయన్స్‌క్లబ్ ఆఫ్ జనగామ మిలీనియం ఆధ్వర్యంలో శుక్రవారం స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు బండ బిక్షపతి అధ్యక్షతన ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్‌లో 7 యూనిట్ల రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి జోన్ చైర్మన్ లయన్ బైరు వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ ఒకరు చేసే రక్తదానం ముగ్గురి ప్రాణాలను కాపాడుతుందన్నారు. రాజు, వేణుగోపాల్‌రెడ్డి, సంతోష్, సుమన్‌రాజ్, దామోదర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రమేష్, పూర్వ రీజియన్ చైర్మన్లు నర్సిరెడ్డి, శ్రీనివాస్, దివ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పలయ్య మృతి సిపిఐకి తీరనిలోటు

**ప్రజాపక్షం/జనగామటౌన్:** కామ్రేడ్ ఉప్పలయ్య మృతి సీపీఐ పార్టీకి తీరనిలోటని సీపీఐ చిల్పూర్ సీపీఐ మండల కార్యదర్శి బోనగిరి కుమారస్వామి అన్నారు. శుక్రవారం చిల్పూర్ మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన సీపీఐ పార్టీ నాయకులు ఉప్పలయ్య మృతిచెందగా సీపీఐ నాయకులు, ఇతర నాయకులు హాజరై నివాళులు అర్పించి వారి కుటుంబానికి సానుభూతిని తెలిపారు. నాయకులురాములు,కుమారస్వామి,అశోక్,రవీందర్, అంజయ్య, వెంకటేష్, రాజయ్య, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధి ధ్యేయం

**ప్రజాపక్షం/మెదక్ :** మెదక్ మున్సిపాలిటీ పరిధి లోని కూరగాయల మార్కెట్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మెదక్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్,మాజీ కౌన్సిలర్ దొంతి లక్ష్మీ ముత్యం గౌడ్, బోద్దుల కృష్ణ, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులతో కలిసి ఎమ్మెల్యే రోహిత్ రావు మార్కెట్ లో విస్తృతంగా పర్యటించారు. వార్డులు వారీగా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధి దిశగా అడుగులు వేస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. మున్సిపాలిటీలో వార్డులు వారిగా ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలను తెలుసుకోవడం జరిగింది అన్నారు.అన్ని వార్డులలో పౌర సౌకర్యాలను పెంపొందించడం ద్వారా మోడల్‌మున్సిపాలిటీగా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తిగా ఉందని ఆ దిశగా ముందుకు పోతున్నామన్నారు. అన్ని వార్డులలో డ్రైనేజీ, సిసి రోడ్లు, తాగునీటి సౌకర్యాలు ఉండేలా చూడాలని ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట ప్రజాప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు తదితరులు ఉన్నారు.

## భవిష్యత్ తరాల కోసం మొక్కలు నాటాలి



**ప్రజాపక్షం/మెదక్:** భవిష్యత్తు తరాల సంక్షేమమే వన మహోత్సవ కార్యక్రమ లక్ష్యమని మెదక్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, ఏఎస్పీ మహేందర్, మెదక్ డియస్పి ప్రసన్న కుమార్,సైబర్ క్రైమ్ డియస్పి సుభాష్ చంద్ర బోస్, ఏఆర్ డియస్పి రంగానాథ్ పోలీసు అధికారులు,సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమంలో జిల్లా పోలీసులు ముందుండాలన్నారు. అన్ని పోలీసు స్టేషన్లలో 18000 మొక్కలు నాటాలని ఆదేశించారు. అలాగే సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని పేర్కొన్నారు. ప్రకృతికి అందం మొక్కలేననీ, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ మధుసుధన్ గౌడ్, ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి,మెదక్ రూరల్ సిఐ రాజశేఖరరెడ్డి, ఆర్ఐ లు రామకృష్ణ, శైలందర్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లెల ప్రగతి కోసమే పనుల జాతర



**ప్రజాపక్షం/మెదక్:** పల్లెల ప్రగతి కోసమే పనుల జాతర కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించుకోవడం జరిగిందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు.శుక్రవారం మెదక్ నియోజకవర్గం లోని బాలనగర్ గ్రామంలో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా డిఆర్డిఓపిడి శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, హౌసింగ్ పీడీ మాణిక్యం, పంచాయతీరాజ్ ఈఈ నరసింహులు, ప్రజాప్రతినిధులు,ఇతర ప్రభుత్వ అధికారులతో కలిసి గ్రామ పంచాయతీ భావన సముదాయానికి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రారంభోత్సవం చేశారు.ఎమ్మెల్యే రోహిత్‌రావ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ ప్రాంతాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తమ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా వేల కోట్ల రూపాయలతో పనుల జాతర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యం

### మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/మెదక్ :** ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించి గ్రామాల అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు ప్రభుత్వం పనుల జాతర 2025 కు శ్రీకారం చుట్టడం జరిగిందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం తూప్రాన్ పరిధిలో ఇస్లాపూర్, వెంకటరత్నాపూర్ గ్రామాలలో పనుల జాతర 2025 కార్యక్రమాన్ని డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో కలిసి పండుగ వాతావరణంలో కలెక్టర్ ప్రారంభించారు. ముందుగా ఇస్లాపూర్ గ్రామంలో 03 లక్షల అంచనా వ్యయంతో ఎస్ బి ఎం గ్రామ పంచాయతీ నిధులతో నిర్మించిన సామూహిక మరుగుదొడ్ల బ్లాకు ను కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం వెంకటరత్నాపూర్ గ్రామంలో92 వేల రూపాయల వ్యయంతో పశువుల పాక నిర్మాణానికి శంకుస్థాపన, 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ భావన సముదాయాన్ని కలెక్టర్ ప్రారంభించారు.

## అన్ని వర్గాలకూ సంక్షేమ పథకాలు అందజేత



**ప్రజాపక్షం/రామాయంపేట:** అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని రామాయంపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రగొల్ల రమేష్‌యాదవ్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీలో నూతన రేషన్ కార్డులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరికి రేషన్‌కార్డు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతిగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. మెదక్ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో రమేష్‌గౌడ్, అయ్యవారి నాగరాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## యూరియాతో ఇతర మందులకు లింకు పెట్టొద్దు



**ప్రజాపక్షం/రామాయంపేట:** యూరియాతో ఇతర మందులకు లింకు పెట్టవద్దని రామాయంపేట మండల సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్‌నారాయణ ఫెర్టిలైజర్ దుకాణాదారులను హెచ్చరించారు. రైతుల నుండి వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎరువుల నియంత్రణ చట్టం 1985 చట్టం ప్రకారం యూరియాతో లింకుపెట్టి ఇతర మందులను రైతులకు బలవంతంగా అమ్మకూడదని ఆదేశించడం జరిగింది. శుక్రవారం రైతుబజారు, మన గ్రోమోర్ సెంటర్, ఆగ్రోస్ రైతు సేవా కేంద్ర నిర్వాహకులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. మూడు రోజుల్లో దుఖాణదారుల సమాధానం ఆధారంగా ఉన్నతాధికారులకు నివేదిక పంపి ఎరువుల నియంత్రణ చట్టం ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. రామాయంపేట మండల వ్యాప్తంగా యూరియా 25వందల మెట్రిక్ టన్నులు అవసరం ఉండగా ఇప్పటి వరకు 1853 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకా కావాల్సిన 7వందల మెట్రిక్ టన్నుల యూరియా కోసం జిల్లా అధికారులకు నివేదిక పంపి వచ్చే విధంగా పకడ్బంది చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈరోజు ప్రగతి దర్మారం, రాయిలాపూర్ గ్రామాల్లో సుమారుగా 55టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేయడం జరిగిందన్నారు.

## ఉపాధి కల్పనలో ముందుకు సాగుదాం..



**ప్రజాపక్షం/శివ్వంపేట :** ఉపాధి కల్పనలో భాగంగా మరింత ముందుకు సాగుదామని పీఏసీఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి అన్నారు. పనుల జాతర కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెద్దగొట్టిముక్ల గ్రామంలో గేదెల షెడ్లను శుక్రవారం ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, ఉపాధి కల్పన, పల్లెలలో మౌలికక వసతుల కల్పను శ్రీకారం చుట్టడానికే పనుల జాతర కార్యక్రమం చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు చంద్రకళశ్రీశైలంయాదవ్, లావణ్యమాధవరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నవీన్, సీనియర్ అసిస్టెంట్ సురేందర్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ సురేందర్, మాజీ డైరెక్టర్ ఆంజనేయులు, మురళీధర్‌రెడ్డి, నాగరాజు తదితరులు ఉన్నారు.

## బిజెపి నాయకుల అరెస్టు

**ప్రజాపక్షం/మనోహరాబాద్:** సేవ్ హైదరాబాద్ చలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమం నేపథ్యంలో మనోహరాబాద్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్ లతోపాటు పలువురు బిజెపి నాయకులను పోలీసులు శుక్రవారం ఉదయం ముందస్తు అరెస్టు చేశారు. అక్రమ అరెస్టులను బిజెపి నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హిందూ వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని మండిపడ్డారు. ప్రజా పాలన పేరుతో ప్రజలను మోసం చేస్తూ హిందూ వ్యతిరేక ప్రభుత్వంగా పేరు తెచ్చుకుందని పేర్కొన్నారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించి ప్రతిపక్ష పార్టీల నాయకులను అణిచివేయాలని చూడడం దురదృష్టకరమని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ మండల అధ్యక్షులు కమ్మరి నరేందర్ చారి, కళ్ళకల్ గ్రామ అధ్యక్షులు కొత్తూరు మల్లేష్ ముదిరాజ్, నాయకులు ఎర్ర కృష్ణ, వర్గంటి రఘురాం రెడ్డి, ప్రణయ్ తదితరులు ఉన్నారు.

## నానో యూరియాతో అద్భుత ప్రయోజనాలు



**ప్రజాపక్షం/మెదక్ :** రసాయన ఎరువులకు దీటుగా నానో యూరియా వాడటం వల్ల అద్భుత ప్రయోజనాలు ఉన్నాయని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.శుక్రవారం తూప్రాన్ మండలంలోని వెంకట రత్నాపూర్ గామంలో నానో యూరియా వాడకం వలన అద్భుత ప్రయోజనాలు ఉన్నాయని స్వయంగా నానో యూరియా గొప్పతనాన్ని వివరిస్తూ కలెక్టర్ స్వయంగా వరి పొలానికి నానో యూరియా పిచికారి చేస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నానో తో పర్యవరణ పరిరక్షణ తోపాటు పోషక విలువల సామర్థం ఎక్కువ ఉంటుందని నేలకు, పంట కు మేలు జరుగుతుందన్నారు రైతుల్లో చైతన్యం రావాలని వివరించారు. పంటలకు రసాయన ఎరువులు వేస్తేనే దిగుబడులు వస్తాయన్న ఆలోచనలో రైతులు ఉన్నారని... పంట ఆరోగ్యం, నాణ్యమైన ఉత్పత్తికి పచ్చిరొట్ట, సేంద్రియ, జీవన ఎరువులు ఎలా ఉపయోగపడతాయో నానో యూరియా కూడా అంతేనని అధికారులు రైతులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్,సంబంధిత వ్యవసాయ అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పనుల జాతర గ్రామసభ

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండలం పరిధిలోని నగరం గ్రామం లో శుక్రవారం రోజున మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల జాతర లో భాగంగా కొత్తగా గుర్తించిన పనులకు శంకుస్థాపన పూర్తి అయిన పనులను ప్రారంభించుట జరిగింది. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం యందు గ్రామ సభను నిర్వహించి ఉపాధి హామీ వర్కర్స్ వద్ద నుండి పశువుల పాకలు, హార్టికల్చర్ ప్లాంటేషన్ పనుల వివరాలు నమోదు చేసుకోవడం జరిగింది, గ్రామ సభలో వికలాంగుల కూలికి, మల్టీ పర్పస్ వర్కర్, సీనియర్ మేట్ కు శాలువ తో సన్మానం చేయించుట జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి ఆర్ఐ ప్రీతి, పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్, సీనియర్ మేట్ గోపి, గ్రామస్థులు గుగ్లోత్ దేవేందర్, జైల్ సింగ్ నాయక్, రవి, విఠల్ ,మోతిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

**ప్రజాపక్షం/పాపన్నపేట:** మండలంలో గణేష్ ఉత్సవాలు, మిలాన్ ఉన్ నబీ వేడుకలను ప్రజలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రం లోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశానికి ఆయన మాట్లాడారు. వినాయక మండప నిర్వాహకులు ఖచ్చితంగా నిబంధనలు పాటించాలని సూచించారు. వేడుకల్లో అన్నీ వర్గాలు, మతాల ప్రజలు పరస్పర సహకారం, సోదర భావంతో వ్యవహరించుకోవాలని సూచించారు. నవరాత్రి వేడుకలకు బందోబస్తు చర్యలు చేపడుతుందని ఆయన పేర్కొన్నారు. మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్, స్థానిక ఎస్సై శ్రీనివాస్ గౌడ్, ఇరువర్గాల మత పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.